క్లుప్తంగా

శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

పర్వతగిరి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పర్వతాల శివాలయంలో శుక్రవారం నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. మండల కేంద్రంలో మీడియాతో గురువారం ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొనాలని కోరారు. ఆయన వెంట బీఆర్‌ఎస్‌ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్‌, తదితరులున్నారు.

ఆలయానికి సోలార్ దీపాల అందజేత



ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటలోని శివరామక్షేత్ర ఆలయానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సోలార్ దీపాలను ఆలయ నిర్మాణ కమిటీకి అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. జెడ్పీటీసీ నిధులతో సోలార్ దీపాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'గృహజ్యోతి' ప్రారంభం

చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో గురువారం జీరో బిల్లును కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం హామీ మేరకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జోర్నెస్, జోజి, థామస్, నాగోతు జోజి, రవికుమార్, జయరాజు, కోటయ్య, మంద నరేశ్, చిరంజీవి, రజాక్ పాల్గొన్నారు.

శివాలయ భూమిని కబ్జా నుంచి కాపాడాలి



సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి స్వామి (శివాలయం) ఆలయ భూమిని కబ్జా నుంచి కాపాడాలని కోరుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడారు. సుమారు 1200 ఏళ్ల క్రితం నాటి ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడుతుండగా వీరగోని రమేశ్ దంపతులు, తాళ్లపల్లి యశోద దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ చెవ్వ మొగిలి, ఉపాధ్యక్షులు కద్దూరి సంపత్, పరికి యాకయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ కక్కెర్ల వీరస్వామి, మడత కేశవులు, ప్రధాన కార్యదర్శి పెండ్లి పురుషోత్తం, సభ్యులు బాలకృష్ణ, రమేశ్, కమలాకర్, కుమారస్వామి, హరీశ్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు పరిష్కరించాలి

సంగెం : ప్రజాపాలన సేవా కేంద్రంలో అందజేసిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జెడ్పీ సీఈఓ జి.రాంరెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజాపాలనను వినియోగించుకోవాలి

చెన్నారావుపేట : మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనను వినియోగించుకోవాలని ఎంపీడీఓ గోవిందరావు కోరారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా, రూ.500 గ్యాస్ సిలిండర్ కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా వర్తించని అర్హులు మళ్లీ ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ దయాకర్, టైపిస్ట్ రజిత పాల్గొన్నారు.

పరిహారం తేల్చాలని వినతి

సంగెం : నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో కోల్పోనున్న భూములకు సంబంధించి పరిహారం తేల్చాలని కోరుతూ మండలంలోని సంగెం, తిమ్మాపూర్, నర్సానగర్, చింతలపల్లి గ్రామాల రైతులు తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి పంట భూములు ఇవ్వడానికి నిరాకరించిన రైతులకు నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. పరిహారం నిర్ణయించకుంటే నోటీసులపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బాధిత రైతులు మాదినేని రాంరెడ్డి, చింతల నర్సయ్య, అల్లెపు కట్టమల్లు, తదితరులున్నారు.

సమాజాభివృద్ధిలో మహిళలు కీలకం



నర్సంపేట : మాట్లాడుతున్న జడ్జి పి.శిరీష



నర్సంపేట : కేక్ కట్ చేస్తున్న మహిళలు



నెక్కొండ : టీచర్లను సన్మానిస్తున్న హెచ్‌ఎం



చెన్నారావుపేట : కేక్ కట్ చేస్తున్న మహిళలు



గీసుకొండలో..

నర్సంపేట : సమాజాభివృద్ధిలో మహిళలు కీలకమని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి పి.శిరీష హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, బాలాజీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు, బాలాజీ విద్యా సంస్థల ఏఓ సురేశ్, డీన్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కల్యాణ మండపంలో..

పట్టణంలోని ఆర్యవైశ్య వాసవి కల్యాణ మండపంలో వాసవి మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా అధ్యక్షురాలు శింగిరికొండ రజని గుప్త మాట్లాడారు. మహిళలకు ఫ్యాషన్ షో, తంబోలా, మ్యూజికల్ చైర్, ఒక నిమిషం, 8 నిమిషాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సంఘం కోశాధికారి ఇమ్మడి పద్మ, కార్యదర్శి చందా స్రవంతి ముఖ్యఅతిథులుగా, న్యాయనిర్ణేతలుగా డాక్టర్ కాసం ఉజ్వల, డాక్టర్ పానుగోటి భారతి, డాక్టర్ వెంగళదాసు సుజాతరాణి పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో అరుణ, వేములపల్లి ఉమాదేవి, మల్యాల శ్రీలత, గంధం సంగీత, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో..

పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర నాయకురాలు తోట చంద్రకళ, జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత మాట్లాడారు. తొలుత సమైక్య జెండాను జిల్లా అధ్యక్షురాలు కవిత ఆవిష్కరించారు.కార్యక్రమంలో సమైక్య జిల్లా నాయకురాలు దేవపాల, మండల అధ్యక్ష, కార్యదర్శులు తెటే మమత, సింగారపు శైలజ, కమ్మల, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాలలో..

నెక్కొండ : మండలంలోని పనికరలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా టీచర్లను హెడ్‌మాస్టర్ సత్యనారాయణ శాలువాలతో సన్మానించి, మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో అనిత, సుకన్య, లీలమ్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో..

చెన్నారావుపేట : స్థానిక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మోహన్‌కాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం ఈశ్వర్, ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, క్యాషియర్ నవనీత చారి, వినోద్‌కుమార్, శిరీష్, కన్నం బాబు, సదిరం రాజు, వీరాచారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు హైమ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

గీసుకొండ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమగాని సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సౌజన్య, ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దార్ రియాజుద్దీన్ మాట్లాడారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిశోర్‌రెడ్డి మహిళా ఉద్యోగులు, పొదుపు సంఘాల మహిళలకు స్టీల్ వాటర్ బాటిల్స్, టవల్స్ అందించారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య మహిళా సిబ్బందికి ఎంపీపీ సౌజన్య చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, ఏఈ సుధాకర్, ఏపీఓ చంద్రకాంత్, ఎంపీటీసీలు భిక్షపతి, వీరారావు, కాంగ్రెస్ నాయకులు మల్రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఎంజేపీ'లో అత్యుత్తమ విద్యాబోధన

● రీజినల్ కోఆర్డినేటర్ మనోహర్‌రెడ్డి



వేడుకలను ప్రారంభిస్తున్న మనోహర్‌రెడ్డి

దుగ్గొండి : మహాత్మ జ్యోతిరావు పూలే (ఎంజేపీ) ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యుత్తమ విద్యాబోధన అందిస్తున్నట్లు గురుకులాల సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ వై.మనోహర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గిర్నిబావిలోని ఎంజేపీ బాలుర గురుకుల విద్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. గురుకులాలు పేద విద్యార్థులకు వరమన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ ఆచార్య రవికుమార్, ప్రిన్సిపాల్ దేవేందర్, వివిధ గురుకులాల హెచ్‌ఎంలు అంజిరెడ్డి, రాజేశ్వరి, రాజేంద్రప్రసాద్, రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నర్సంపేట : పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్‌ను హనుమకొండలోని బాలరక్ష భవన్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ, కేయూ లా కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ సన్మానించారు. అనంతరం మధురిమ మాట్లాడారు. చైల్డ్ హెల్ప్‌లైన్-1098 ద్వారా ఆడపిల్లలు, బాలల, మహిళల రక్షణ, అభివృద్ధికి ప్రభాకర్ కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారులు సంతోశ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, బాలల సంక్షేమ సమితి సభ్యులు పరికి మధుకర్, కె.దామోదర్, రాజేంద్రప్రసాద్, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు..



చెన్నారావుపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని చెన్నారావుపేట కాలనీకి చెందిన అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీబాయి, కృష్ణవేణి ఉత్తమ అంగన్‌వాడీ టీచర్లుగా ప్రశాంస పత్రాలు అందుకున్నారు. వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారికి డీబ్ల్యూఓ శారద, ఏసీడీపీఓ విద్య ప్రశాంస పత్రం అందించి సన్మానించారు.

అంగన్‌వాడీ టీచర్, హెల్పర్‌కు..



రాయపర్తి : మండలంలోని మొరిపిరాల-2 సెంటర్ అంగన్‌వాడీ టీచర్ పద్మ, కాట్రపల్లి-2 హెల్పర్ కనకతార ఉత్తములుగా ఎంపికయ్యారు. వారికి డీడబ్ల్యూఓ శారద, సీడీపీఓ డెబోరా, సూపర్‌వైజర్ మాధవీలత మెమోంటో, అవార్డు అందజేశారు.

మోదీకి ఎస్‌బీఐ కవచం : కాంగ్రెస్



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

వర్ధన్నపేట : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ప్రధాని నరేంద్రమోదీ కవచంగా వాడుకుంటున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆరోపించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎస్‌బీఐ బ్రాంచ్ వద్ద ఎర్రబెల్లి స్వర్ణ గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని ప్రధాన పార్టీలు ఎస్‌బీఐలో అప్పులు తీసుకుని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నడుచుకుంటున్నాయని తెలిపారు. బీజేపీ రూ.26 వేల కోట్లు అప్పు తీసుకుందని, అప్పు కట్టాలని సుప్రీంకోర్టు చెప్పినా సమయం కావాలని కోరడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అవాస్తవ లావాదేవీలను కప్పిపుచ్చుకోవడానికి మోదీ ప్రయత్నిస్తున్నట్లు మండిపడ్డారు. ఎస్‌బీఐ కూడా మోదీకి వత్తాసు పలకడం దారుణం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, భూక్యా శ్రీలత, తుమ్మల రవీందర్, జిల్లా నాయకులు నరుకుడు వెంకటయ్య, చిదిరాల కుమారస్వామి, అఫ్సర్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ గోవిందరావు

చెన్నారావుపేట : వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీఓ గోవిందరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ నీటిని నల్లాల ద్వారా ప్రజలకు ప్రతీరోజు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మిషన్ భగీరథ నీరు సరఫరా కాని రోజు ప్రభుత్వ మంచినీటి బావుల ద్వారా నీరు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా షెడ్ నెట్‌లు ఏర్పాటు చేసి రోజు నీరందించాలని,గ్రామాల్లోని చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించాలని చెప్పారు. సమావేశంలో ఎంపీఓ శ్రీధర్ రాజు, ఏపీఓ అరుణ, ఈసీ కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు రైతు ఫిర్యాదు

పర్వతగిరి : తన పొలానికి విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన విద్యుత్ కనెక్షన్ తొలగిస్తున్న వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని చింతనెక్కొండకు చెందిన రైతు భూక్యా రాములు పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా రాములు తన గోడు వెళ్లబోసుకున్నారు. ఈనెల 3న మళ్లీ కొందరు విద్యుత్ కనెక్షన్ తొలగించి వైర్లను కెనాల్‌లో పడేశారని తెలిపారు. తన అరటి పంట ఎండలకు ఎండిపోతోందని చెప్పారు. న్యాయం చేయాలని కోరారు.

రైతుతో విద్యుత్ అధికారుల కుమ్మక్కు..

మండలంలోని చింతనెక్కొండకు చెందిన రైతు భూక్యా రాములుతో విద్యుత్ శాఖ అధికారులు కుమ్మక్కయ్యారని రైతులు ఆరోపించారు. ట్రాన్స్‌ఫార్మర్‌పై కనెక్షన్లు లేవని, జీరో లోడ్‌గా తెలుపుతూ విద్యుత్ అధికారులు తప్పుడు రిపోర్టు ఇచ్చి అక్రమంగా కనెక్షన్ పొందాడని చెప్పారు. రాములు వల్ల మోటార్లు కాలి నష్టం వాటిల్లిన క్రమంలో రూ.10 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయగా రూ.5 వేలే ఇస్తానని ఒప్పుకున్నా ఇవ్వకపోవడంతో కనెక్షన్ తొలగించినట్లు తెలిపారు. రాములు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం తగదన్నారు.

'ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించండి'

నర్సంపేట : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ కోరారు. పట్టణంలో వడ్లకొండ స్వామి అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు దండుకోవాలని చూస్తోందని, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పదేళ్లలో ప్రజాసమస్యలను విస్మరించిందని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అక్కపెల్లి రమేశ్, మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, నాయకులు గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్యాంప్‌ను వినియోగించుకోవాలి

రాయపర్తి : మండల కేంద్రంలోని విద్యావనరుల (ఎమ్మార్సీ) కేంద్రంలో ప్రతీ గురువారం నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంప్‌ను దివ్యాంగులు వినియోగించుకోవాలని ఐఈ కోఆర్డినేటర్ సుభాశ్ కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం నిర్వహించిన క్యాంప్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. గురువారాల్లో ఎమ్మార్సీ కేంద్రంలో ప్రభుత్వం సీడబ్ల్యూఎస్‌ఎన్ పిల్లలకు ఉచితంగా ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ గుమ్మడవెల్లి కిరణ్, ఫిజియోథెరపిస్ట్ స్వాతి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అలువాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

వర్ధన్నపేట : అర్హులు ఓటు హక్కు వినియోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ వినేందర్‌రెడ్డి కోరారు. నెహ్రూ యువ కేంద్ర యూత్ కోఆర్డినేటర్ నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయంలో గురువారం నిర్వహించి కార్యక్రమంలో వినేందర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేశ్, జూనియర్ అసిస్టెంట్ అశోక్, సిబ్బంది స్వాతి, గాజు రవి పాల్గొన్నారు.

ఆలయ కమిటీల ఎన్నిక

నెక్కొండ : మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి (రామాలయ), ఆంజనేయ స్వామి ఆలయాల కమిటీలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. రామాలయ కమిటీ చైర్మన్‌గా కొమ్మారెడ్డి సుధాకర్, ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా బెజ్జంకి వెంకటేశ్వర్లు నియమితులైనట్లు చెప్పారు. కమిటీ డైరెక్టర్లుగా గుంటుపల్లి ప్రభాకర్‌రావు, కొత్తకొండ గణేశ్, రాపాక అనిల్, కొంగర హైమావతి, సోమ సతీశ్‌రెడ్డి, దేవనబోయిన వీరస్వామి, కక్కెర్ల శ్రీనివాస్, కొల్కనూరి యాకలక్ష్మిలను నియమించామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్లు మాట్లాడారు. ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నేడు (శుక్రవారం) మహాశివరాత్రి వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు బీవీఎస్.శాస్త్రి, భవిశాస్త్రి పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ముస్తాబు

సంగెం : సంగమేశ్వరాలయం



నల్లబెల్లి : గుండ్లపహాడ్ రాజరాజేశ్వర ఆలయం





నర్సంపేట రూరల్ : శ్రీరామలింగేశ్వర ఆలయం



చెన్నారావుపేట : సిద్ధేశ్వరాలయం



ఖానాపురం : శివాలయం

సాక్షి నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా నేడు (శుక్రవారం) మహాశివరాత్రి వేడుకల నిర్వహణకు ఆలయాలు ముస్తాబయ్యాయి. ఆలయ కమిటీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో, పలు రకాల లైట్లతో అలంకరించారు. భక్తుల కోసం తాగునీటి, ఇతర మౌలిక వసతులు కల్పించారు.

టెన్త్‌లో మెరుగైన ఫలితాలే లక్ష్యం



రాయపర్తి : మాట్లాడుతున్న సారయ్య



నెక్కొండ : టీషర్ట్స్ అందజేస్తున్న సారయ్య

● జిల్లా ఏఎంఓ మాలోతు సారయ్య

రాయపర్తి : పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులను చైతన్యవంతం చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) మాలోతు సారయ్య కోరారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌ను, మండల విద్యావనరుల కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు 10 జీపీఏ, నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సబ్జెక్టుల వారీగా వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా పరీక్షలు రాసేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ, హెచ్‌ఎం గారె కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు సతీశ్, ఏవీఆర్.చార్యులు, స్వర్ణలత, శ్రీనివాస్, యాకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ

నెక్కొండ : హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ దంపతులు కిరణ్‌ప్రసాద్-రజిత దంపతులు పంపించిన టీషర్ట్‌లను మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జిల్లా ఏఎంఓ మాలోతు సారయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రత్నమాల, హెడ్‌మాస్టర్ రాజ్‌నాయక్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఐలయ్య, భారతి, గంగాధర్, వెంకటరమణ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం



నర్సంపేట రూరల్:విద్యార్థులతో ఉపాధ్యాయులు



చెన్నారావుపేట : లింగగిరి స్కూల్‌లో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలోని జెడ్పీ సెంకడరీ స్కూల్‌లో గురువారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కూడం సాంబయ్య, సమ్మయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

లింగగిరిలో..

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి ప్రైమరీ స్కూల్‌లో హెచ్‌ఎంగా అంజలి, ఉపాధ్యాయులుగా సాత్విక, రాంచరణ్, సంతోశ్, రోహిత్, ప్రవచన్, అంజిల్, గౌతమ్, వర్షిని, అటెండర్‌గా సాయికృష్ణ వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కట్టస్వామి, ఉపాధ్యాయులు చంద్రభాన్ రాజ్, జయశ్రీ, సయ్యద్ రహ్మత్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో యువతకు ప్రాధాన్యం

నర్సంపేట : బీజేపీ యువతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజుపేటకు చెందిన పది మంది యువకులు బీజేపీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా వారిని రాణాప్రతాప్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు యువత సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బాల్నె జగన్, పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు, దుగ్గొండి మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, పట్టణ కౌన్సిలర్ లూనావత్ కవిత వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల గెలుపే లక్ష్యం

నల్లబెల్లి : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శ్రేణులు పని చేయాలని చేరికల కమిటీ ఇన్‌చార్జ్ రాణాప్రతాప్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బొద్దు రెడ్డి ప్రతాప్‌రెడ్డిని సన్మానించారు. సమావేశంలో మండల ఇన్‌చార్జ్ మల్యాల వినయ్‌కుమార్, నాయకులు తడుక అశోక్‌గౌడ్, బచ్చు వెంకన్న, పెరుమాండ్ల కోటి, వేముల రాజు, తడుక వినయ్, రమేశ్, పాపయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా కృష్ణమాచార్యులు



కృష్ణమాచార్యులు



మహేందర్‌రెడ్డి

రాయపర్తి : పాలకుర్తి సోమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్‌గా మండలంలోని కొలన్‌పల్లికి చెందిన తిరుమల కృష్ణమాచార్యులు, డైరెక్టర్‌గా మహబూబ్‌నగర్‌కు చెందిన పెండ్లి మహేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.